# ఆదిలాబాద్-మంచిర్యాల సూర్య

దినపత్రిక

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 29 డిసెంబర్ 2024 , పేజీలు 05




## రైతుల ఖాతాలలో 76 కోట్ల 36 లక్షల రూపాయలు జమ

### ..జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 319 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 76 కోట్ల 36 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 319 కొనుగోలు కేంద్రాల ద్వారా 64 వేల 126 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 19 వేల 220 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 5 వేయి 259 మంది రైతుల ఖాతాలలో 76 కోట్ల 36 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 104 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని, అకాల వర్షాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# గిరిజన విద్యార్థులు డిజిటల్ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కెరెమెరి, సూర్య మేజర్ న్యూస్**

గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని హట్టి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ ల్యాబ్ ను సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతులలో బోధించే పాఠ్యాంశాలతో పాటు డిజిటల్ ల్యాబ్‌ల ద్వారా అర్థం కాని విషయాలను నేర్చుకుని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు డిజిటల్ ల్యాబ్ లో కూర్చుని అర్థం కాని పాఠాలను వినాలని, జిల్లాలోని హట్టి, ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాలలలో డిజిటల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె.రమాదేవి, ఎ.సి.ఎం.ఓ. ఉద్ధవ్,జి.సి.డి.ఓ.శకుంతల, ఉపాధ్యాయులు ,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పేరు వింటే చాలు గల్లీ నుండి ఢిల్లీ వరకు పేరు మారు మోగాల్సిందే.అలాంటి బెల్లంపల్లిలో పోలీసుల అండ దండలతో హ్యూమన్ ట్రాఫికింగ్ (వ్యభిచారం )జోరుగా సాగుతుందని ప్రజలు గుస గుసలాడుకుంటున్నారు. ఇదంతా బి ఆర్ ఎస్ హయాంలో దందాలు చేసుకుంటూ తమని తాము రక్షించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన యువ నాయకులు చేస్తున్నారు అనేది విశ్వసనీయ వర్గాల సమాచారం.పైకి మాత్రం కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ, బి ఆర్ ఎస్ కు చెందిన వ్యక్తి ఓ ఫామ్ హౌస్‌లో గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయిలను ఎర వేసి రియల్ ఎస్టేట్ దందాలు చేసుకుంటూ పోలీసులుతో లాబీయింగ్ చేస్తున్నారు అనేది ప్రజల వాదన. ఇదిలా ఉంటే అసలు పార్టీ మారి అమ్మాయిలని ఎర వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం వెనుక కాంగ్రెస్ పార్టీని, స్థానిక ఎమ్మెల్యేను బదనాం చేయాలనే కుట్ర ఉందా అనేది వెయ్యి డాలర్ల ప్రశ్న.ఏది ఏమైనా డబ్బు ఎర చూపి పేద, మధ్య తరగతి అమ్మాయిలకు మాయ మాటలు చెప్తూ వారి శరీర సుఖాన్ని తాకట్టు పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు దోచుకోవడం, దాన్ని పోలీసులు చోద్యంగా చూడడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా పోలీసులు అమ్మాయిలను అడ్డుపెట్టుకొని వ్యాపారం చేసే వారి ఆటలు కట్టిస్తారా లేక ప్రజల వాదనకు బలం చేకూరుస్తారా,అలానే వారితో దోస్తీ చేస్తారో వేచి చూడాల్సిందే!

## బెజ్జూర్‌లో అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**బెజ్జూర్,డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్‌లో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ఆకస్మికంగా పర్యటించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,పలు రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు.మందుల



నిల్వ గురించి ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు.అన్ని రకాల మందులు,టీకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.మారుమూల ప్రాంతం కావున అందుబాటులో ఉండి అంకితభావంతో సేవలందించాలని వారు సిబ్బందికి సూచించారు.అనంతరం మండలకేంద్రంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ధాన్యాన్ని కొనాలని,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్మేవిధంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తహశీల్దార్ భూమేశ్వర్,ఆర్ఐ సంతోష్,ఏపీఎం మోహన్ లాల్,ఏఈఓ మీనా,సీసీ భద్రయ్య,సిబ్బంది వున్నారు.

### ప్రశాంతమైన వాతావరణంలో

# నూతన సంవత్సర వేడుకలు జరుపు కోవాలి

### - స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్,ఆకస్మిక వాహన తనిఖీకు నిరంతరం పెట్రోలింగ్ - డీసీపీ ఏ. భాస్కర్

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి,డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు,రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవడం కోసం,ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను,ప్రధాన కూడలల్లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్,ఆకస్మిక వాహన తనిఖీలు, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,సాయంత్రం సమయం నుండి విసేబుల్ పోలీసింగ్ ఉండాలని, అధికారులకు, సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను నూతన సంవత్సర వేడుకల కోసం బయటకు




పంపించి ఇబ్బందులు పడవద్దని,పిల్లలను బయటకు వెళ్లకుండా శ్రద్ధ వహించి వారిని పర్యవేక్షించి కుటుంబ సమేతంగా ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోనెల చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్,మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,ఎస్సైలు పాల్గొన్నారు.



ప్రభుత్వం ద్వారా ఎస్సీ వర్గీకరణ

# అమలుకు కమిటీల నిర్మాణం

**బెల్లంపల్లి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ప్రభుత్వం వర్గీకరణను అమలు పరిచేలా పోరాడేందుకు ఎమ్మార్పీఎస్ ను



పట్టణాల్లో,మండలాల్లో పునర్నిర్మాణం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య తెలిపారు. ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి మండల ఇంచార్జీ జిలకర శంకర్ అధ్యక్షతన బెల్లంపల్లిలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడో తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించనున్న వెయ్యి గొంతులు, లక్ష డప్పులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాదిగలు మాదిగ ఉప కులాల ప్రజలను జాగ్రతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ ఒక్కొక్క డప్పుతో హాజరయ్యే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త మాదిగలను, మాదిగ ఉపకులాల ప్రజలను సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంతెన కొమురయ్య, మిట్టపల్లి మల్లయ్య, రత్నం ఐలయ్య, ఆఇళ్ళ రామకృష్ణ, యువ నాయకులు కాంపెల్లి సతీష్ ,రామగిరి మహేష్,

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

- అధ్యక్షులుగా వాసాల శంకర్

**మందమర్రి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులు తమ మాతృ సంస్థపై మమకారం చంపుకోలేక, సింగరేణి యాజమాన్యం తమపై చిన్న చూపు చూస్తున్నప్పటికీ, తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు తమంతట తాముగా మందమర్రిలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. మెడికల్ అన్ఫిట్, రిటైర్మెంట్ అయిన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు శనివారం సింగరేణి మైదానంలో సమావేశం ఏర్పాటు చేసుకుని తమకు తాముగా నూతనంగా సింగరేణి కార్మిక సంక్షేమ సంఘం ఏర్పరచుకున్నారు. ఈ సమావేశంలో సభ్యులంతా కలిసి సింగరేణి రిటైర్డ్ కార్మికుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా వాసాల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రకృతికి వ్యతిరేకంగా బొగ్గు గనుల్లో పనిచేసే దేశానికి వెలుగునిచ్చిన రిటైర్డ్ కార్మికుల జీవితాలు చాలా తక్కువ పెన్షన్ తో అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. సింగరేణిలో 2021 తరువాత రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ ద్వారా చెల్లించవలసిన పెన్షన్ వెంటనే అమలు చేయాలని, రిటైర్డ్ కార్మికులకు ఉండడానికి ఇల్లు లేక కనీసం భూమి కూడా లేక ఇబ్బందులు పడుతున్న వారికి మిగులు క్వార్టర్లను కేటాయించాలని, లేని పక్షంలో 250 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. వైద్య ఖర్చులు నిమిత్తం 8 లక్షల నుండి 10 లక్షలు పెంచుతామని డిప్యూటీ సీఎం హామీని వెంటనే అమలు



చేయాలని కోరారు. సభ్యులు నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు నా బాధ్యతను నిర్వహిస్తూ కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పదవి విరమణ పొందిన కార్మికులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట్‌లో బాలమేళ

**తిర్యాని,డిసెంబర్28,సూర్య మేజర్ న్యూస్**
చిన్నపిల్లల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు అంగన్ వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో,కథలతో విద్యాబోధన చేస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో సాదియా రుక్సానా తెలిపారు. శనివారం గంభీరావుపేట్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బాలమేళ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ 3నుండి5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు.ప్రతిరోజూ పిల్లలకు అందించే పౌష్టికాహారం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు పిల్లల్లోఎదుగుదల అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా తిర్యాని సెక్టర్ లోని కేంద్రాల నుంచి వచ్చిన పిల్లలు తాము నేర్చుకున్న ఆటపాటలను,కథలను ప్రదర్శించిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ లు ముత్యం వరలక్ష్మీ ,రాణి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ తిరుపతమ్మ, అంగ న్వాడీ టీచర్లు మల్లీశ్వరి, కమల,ప్రేమల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికే

# కళాకారుల ఎంపిక

- గాయకులు వరంగల్ శ్రీనివాస్

**జన్నారం, డిసెంబరు 28, సూర్య మేజర్ న్యూస్ :**
మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికే గ్రామీణ ప్రాంతాల నుంచి కళాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని గాయకులు వరంగల్ శ్రీనివాస్ అన్నారు. నూరేళ్ల నా ఊరు గేయానికి కళాకారుల ఎంపిక కోసం శనివారం జన్నారం మండల కేంద్రంలో గల పిఆర్టియు భవనంలో జరిగిన ఉమ్మడి జిల్లా కళాకారుల సమావేశంలో వరంగల్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఒక గ్రామంలో 125 సంవత్సరాలు నిండిన వృద్ధులు పడిన బాధలను వివరిస్తూ నూరేళ్ల నా ఊరు గేయ కావ్యం అయినా ఓయమ్మ నా పల్లె




సీమా అనే 243 చరణాలతో కూడిన పాటను స్వయంగా రాసి పాడటం జరిగిందని ఈ పాటను మంచి మేధావులు కొనియాడడం జరిగిందని అన్నారు. ఈ పాటలో ఉన్న కొత్త పదాలను తీసుకొని పాడించడానికి కళాకారుల ఎంపిక ఇక్కడ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అంటే తనకు ఎంతో ప్రేమ అని ఈ జిల్లాలో మంచి కళాకారులు ఉన్నారని వారిని మరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరమన్నారు. గ్రామాలలో జరుగుతున్న సాంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా పల్లె పాటలు అంటే పల్లె ప్రజలు ఆదరిస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంతగానో పనిచేసిందని దానికి తోడు ప్రజలు సైతం జై కొట్టారని అన్నారు. ఈ కార్యక్రమానికి ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వరంగల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకులు మల్లిక్ తేజ, జూపాక శ్రీను, ఉప్పులేటి నరేష్, తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, కొండు జనార్ధన్, లింగంపల్లి రాజలింగు, ముల్కల మురళి, లావుడ్యా రమేష్, ఎస్ సి టి రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణ పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక



గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సాధించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని



అధికారులను ఆదేశించారు. ఇండ్లలో విద్యుత్, త్రాగునీటి వసతి పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా అధికారులు వివరాల నమోదులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయనిర్మాణానికి సహకరించండి

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్,
ఆదే గజేందర్‌ను కోరిన అయ్యప్ప భక్తులు

**నేరడిగొండ ,డిసెంబర్ 29,సూర్యమేజర్ న్యూస్.**
ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదే గజేందర్ ను తేజాపూర్ అయ్యప్ప భక్తులు ఇద్దరిని మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని ఎమ్మెల్యేతేజాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప ఆలయ నిర్మాణానికి నిధులు







ఇవ్వాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆదే గజేందర్ ను కలిసి నిధులు ఇవ్వాలని కోరారు ఎమ్మెల్యే, ఆదే గజేందర్ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి సానుకూలంగా స్పందించారు ఎమ్మెల్యే ని కలిసిన భక్తులు రవీందర్,నర్సారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శోభనరెడ్డి, మెరుగు భాస్కర్, అజెయ్ రెడ్డి, ముత్యం, స్వాములు కలిశారు.

### దంపింగ్ యార్డు నిర్వహణ సమర్ధవంతంగా

# సక్రమంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

డంపింగ్ యార్డు నిర్వహణలో సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి నిర్మల్ లోని సమీపంలో డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ డంపింగ్యార్డ్నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి, పొడి చెత్తలను వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని సూచించారు. సెగ్రిగేషన్ ప్రదేశంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, పేపర్, తుక్కు, గాజు సీసా, అట్ట పెట్టెలను వేరువేరుగా విభజించి పునరువినియోగానికి వీలున్న



చెత్తను వేరు చేసి ఉంచాలన్నారు. డంపింగ్ యార్డ్ ఆవరణలో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోజువారీగా డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, నిర్వహణ, సెగ్రిగేషన్, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, పశు సంవర్ధక శాఖ అధికారి బాలీడ్ అహ్మద్, నిర్మల్ గ్రామీణ తహసిల్దార్ సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై

# కఠిన చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ చాంబర్లో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ త్రవ్వకాలను గుర్తించి, పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను కేవలం నిబంధనల మేరకు మాత్రమే సేకరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఆ నిర్మాణాల గుత్తేదారులకు తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆయా నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుక వివరాల నివేదికలను అందజేయాలని సూచించారు. నివేదికల ప్రకారమే ఆయా శాఖలో జరుగుతున్న నిర్మాణాలకు ఇసుక సరఫరా చేయబడుతుందని, గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను కొనుగోలు చేయరాదని ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఇసుక అక్రమ తవ్వకాలను, రవాణాను అరికట్టాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు శంకరయ్య, అశోక్ కుమార్, సందీప్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ లీగ్ ఉత్కంఠ పోరులో సజ్జు టీమ్ విజయం

**మందమర్రి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం వేదికగా నిర్వహించిన మందమర్రి ప్రీమియర్ క్రికెట్ లీగ్ లో సజ్జు టీమ్ ఘన విజయం సాధించింది. శనివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో సజ్జు లెవెన్ వర్సెస్ తేజ లెవన్ జట్లు తలపడగా ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో సజ్జు టీమ్ సభ్యులు తమ సత్తా చాటి టైటిల్ ను కైవసం చేసుకున్నారు. ఫైనల్లో సజ్జు లెవెన్ వర్సెస్ తేజ 11 జట్లు తలపడగా 14 ఓవర్ల మ్యాచ్ లో తేజ టీం మొదటగా బ్యాటింగ్ చేసి 99 పరుగులు చేయగా, 100 పరుగుల చేదన లక్ష్యంతో బరిలోకి దిగిన సజ్జు టీం 13.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది. ఈ మ్యాచ్ లో సజ్జూ టీం క్రీడాకారుడు పచ్చమట్ల శ్రీకాంత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి అర్ధ శతకం పరుగులు సాధించి జట్టును విజేతగా నిలిచేందుకు కారణమయ్యాడు. సంయమనంతో ఆడిన పిండి సాగర్ ఇట్టి టోర్నీకి ఉత్తమ క్రీడాకారుడిగా నిలిచాడు. సింగరేణి మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీకి ముఖ్యఅతిథిగా మందమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజశేఖర్ హాజరై ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. అంతేకాకుండా క్రీడలు ఆరోగ్యానికి, దేహ దారుఢ్యానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఇరుజట్లకు ఎస్సై అభినందనలు తెలిపారు. ఈ విజేత కార్యక్రమంలో ఇరుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక పురోభివృద్ధికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయం

### ..ఐఎన్టియూసి నాయకులు

**కాసిపేట, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

ఆర్థికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ లేని లోటు ఎవ్వరూ పూడ్చలేనిదని, దేశ ఆర్థిక పురోభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని ఐఎన్టియుసి నాయకులు అన్నారు. శనివారం ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం మందమర్రి ఏరియాలోని కాసిపేట్-1 గని పై ఏర్పాటు చేసిన సంతాప సభలో ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్లు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రంగంలో ఒక ప్రత్యేక ముద్రను వేసి తన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ఆర్థికంగా పరుగులు పెట్టించిన దేశోద్ధారకుడు, ఆర్థికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హఠాన్మరణం చెందడం దిగ్భ్రాంతిని కలగజేసిందని, వారు దేశానికి చేసిన సేవలు వెలకట్టలేవని అన్నారు. పది సంవత్సరాల పాటు ఈ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేపట్టి ఆర్థిక సుడిగుండంలో చిక్కుకున్న భారతదేశాన్ని రక్షించిన మహా మేధావి మన్మోహన్ సింగ్ అని, సింగరేణి సంస్థ బి ఐ ఎఫ్ ఆర్ లో కి వెళ్ళినప్పుడు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, ఇతర సంఘాల విన్నపం మేరకు అప్పటి కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చొరవతో 400 కోట్ల రూపాయల గ్రాంటును ఇచ్చి సింగరేణి సంస్థను కాపాడి, సంస్థకు పునర్జీవం పోసిన గొప్ప దార్శనీకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. సోనియా గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేసి ఈ దేశాన్ని ఆర్థిక పురోభివృద్ధికి దిశగా పయనింపచేసే శక్తి మాన్మోహన్ సింగ్ కే ఉన్నదని గ్రహించి ఆయనని దేశ ప్రధాని చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ నమ్మకాన్ని నిలబెడుతూ పది సంవత్సరాలపాటు నిరాటకంగా దేశ జీడీపీ 9% సాధించి దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాకారంలో కూడా తన ముద్రను వేసి రాజ్యసభలో ప్రధానమంత్రి హోదాలో తెలంగాణ బిల్లును ఆమోదింపజేసి తెలంగాణ ప్రజల కళను నిజంచేసారని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు రవీందర్, కన్నయ్య, ఇదునూరి బాపు, బన్న లక్ష్మణ్ దాస్, పిట్టల శివ, ఓవర్మెన్ శ్రీనివాస్ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి సర్వే క్రాస్ చెకింగ్

**వాంకిడి డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపిడివో ప్రవీణ్ కుమార్ శనివారం క్రాస్ చెకింగ్ చేశారు.



సరాండి. బెండార గ్రామ పంచాయతీలలో చేపడుతున్న సర్వేను పరిశీలించి తన వద్ద ఉన్న లాగిన్తో ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను పోల్చి చూసి అప్లోడ్ చేశారు. అనంతరం నర్సరీలను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఏపీవో శ్రావణ్ కుమార్, పంచాయతి కార్యదర్శులు ఉన్నారు.

### దుప్పట్లు పంపిణీ చేసిన

# మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్

**జన్నారం, డిసెంబరు 28, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ దుప్పట్ల పంపిణీ చేశారు. తీవ్రమైన చలి కారణంగా ముసలి వాళ్లకు దుప్పట్లు పంపిణీ చేసి తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మరోసారి తన ఉదారతను చాటుకున్నాడు. రాఘవేంద్ర విద్యాసంస్థల తరపున ఈ సంవత్సరం వర్షాకాలంలో గొడుగులు మరియు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన జడ్పిటిసిగా ఎన్నో సేవలు చేసి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించి, పదవి లేకపోయినా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలనీ, ఇంకా మరి ఎంతో మందికి తాను స్ఫూర్తిగా ఉండాలని అంటున్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ లక్ష్మణ్, తాజా మాజీ వార్డ్ మెంబర్ జాజాల శ్రీకాంత్, నోముల రాజ్ కుమార్, రాగుల శంకర్, రాఘవేంద్ర విద్యాసంస్థల కళాశాల మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో నిర్వహించబోవు నుమాయిష్ (ఎగ్జిబిషన్)కు
# పటిష్ట ఏర్పాట్లు చేయాలి...జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో నిర్వహించబోవు నుమాయిష్ (ఎగ్జిబిషన్) కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నుమాయిష్ నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 5 నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజులపాటు 'నిర్మల్ ఉత్సవాలు' పేరుతో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నుమాయిష్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, విద్య, పెయింటింగ్స్,హస్త కళలు,మహిళా స్వయం సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి నుమాయిష్ విజయవంతంచేయాలన్నారు.ఈకార్యక్రమం ప్రజలందరికీ తెలిసే విధంగా హోర్డింగ్స్ ఏర్పాటు చేసి, కరపత్రాలను పంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. చరిత్రకారులతో జిల్లా చరిత్రను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ప్రజలను ఆకర్షించే విధంగా నుమాయిష్ పరిసర ప్రాంతాలను అందమైన లైటింగ్ తో ముస్తాబు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న ప్రజలు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న వస్తువులను https://docs.google.com/forms/d/1h5XUPVatFSTOHi0_ZjzkFWMRMZIynqxPQ_wXk8rcQog/edit ఆన్ లైన్ లింకు ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునన్నారు. ఇతర వివరాల కోసం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి చరవాణి నంబరు 9849913071 ను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఈడీఎం నదీమ్, డిఎమ్ హెచ్ఓ రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంక్షేమ కమిటీ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్

### - భిక్షాటన నియంత్రణకు చర్యలు చేపట్టాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

భిక్షాటన నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శనివారం పట్టణంలోని బాలల సంక్షేమ కమిటీ కార్యాలయాన్ని ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. జిల్లాలో కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, బాల్యవివాహాల నియంత్రణ, అనాథ బాలల గుర్తింపు, తదితర అంశాలపై సిడబ్ల్యుసి









సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జనవరి 01 నుండి భిక్షాటన నియంత్రించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భిక్షాటన నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలనీ సూచించారు. పట్టణాలలోని ముఖ్య కూడలలో బిక్షాటన చేస్తున్నా వారిని గుర్తించి, పునరావాస కేంద్రాలను తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో భిక్షగాళ్లకు ఆశ్రయం, ఆహారం, విద్య, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించాలని తెలిపారు. భిక్షాటనను నియంత్రించేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. భిక్షాటనను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి బిక్షాటన నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు చేసిన, ప్రోత్సహించిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మురళి, సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జంగుబాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని కెరమెరి మండలంలోని కోటపరందోలి-బిడ్వార్ గ్రామంలో జనవరి 13, 2025న జరుగనున్న జంగుబాయి మాతా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలంలోని హట్టి గ్రామంలో గల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 13న జరుగనున్న జంగుబాయి క్షేత్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా దేవస్థాన కమిటీ సభ్యులు,అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. జాతరలో త్రాగునీరు, రహదారి సౌకర్యాలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, జాతరలో వైద్య శిబిరం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారులు అప్రమత్తత చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, దేవస్థాన కమిటీ ప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డి.ఎస్.పి. కరుణాకర్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేపల పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**వాంకిడి డిసెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**



చేపల పెంపకందారులు చేపల పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండలం సరాండి గ్రామంలో చేపల పెంపకం కొరకు రైతులు ఏర్పాటు చేసుకున్న చేపల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేపల పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందేలా పెంపకందారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామానికి చెందిన 7 మంది గిరిజన రైతులు సుమారు 15 ఎకరాలలో నిర్మించుకున్న చేపల చెరువులలో అధిక లాభాలు వచ్చే చేపల రకాలు పెంచి మరింత ఆదాయాన్ని పొందాలని తెలిపారు. చెరువులలో చేపల పెంపకంపై రైతులకు అధికారులు సూచనలు, సలహాలు అందించాలని, చేపల పెంపకం వైపు రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, తహశిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ మధు భౌతిక దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన మాల మహానాడు సీనియర్ నాయకుడు కుసుమ మధు అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ అరుణ్, మహేష్,చంద్రశేఖర్, తోటపల్లి శ్రీను,సురేష్ మంజిత్, లక్ష్మణ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

**బెల్లంపల్లి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయమని తాండూర్ మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం రోజున తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత ఆయనకు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాల్వాజి మహేందర్ రావు, సురం రవీందర్ రెడ్డి,గట్టు మురళీధర్ రావు,కాదరి రత్నాకర్ రావు,పెరం శ్రీనివాసు,సూరం దామోదర్ రెడ్డి,కపర్తి సుభాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం అమలు చేయాలని ర్యాలీ

**బెల్లంపల్లి,డిసెంబర్28,సూర్యమేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని సుప్రీం కోర్టు ప్రకటించిన తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు పరచాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం బెల్లంపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ బుర్ర సతీష్ మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ న్యాయ మైన డిమాండ్ అని అన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు ప్రకటించిన సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణలో ఎస్సీల వర్గీకరణ అమలు పరుస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 3న హైదారాబాద్ లో మందకృష్ణ ఆధ్వర్యంలో వెయ్యి గొంతులు,లక్ష డప్పులు అనే కార్యక్రమానికి ఎమ్మార్పీ ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, బెల్లంపల్లి మండల ఇన్చార్జి జిలకర శంకర్,జిల్లా,పట్టణ సీనియర్ నాయకులు మల్లరపు చినరాజం, మంతెన కొమురయ్య, రత్నం ఐలయ్య, అయిల్ల రామకృష్ణ రామగిరి మహేష్ కుమార్, కాంపెల్లి సతీష్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిర్మల్ కేజీబీవీ విద్యార్థినుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ కేజీబీవీ విద్యార్థినుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.నిర్మల్ కేజీబీవీ విద్యార్థులు అనారోగ్యంపై అధికారులతో విచారణ జరపగా, వారి నివేదిక ప్రకారం సదరు విద్యార్థులు గ్యాస్ట్రిక్ సమస్యతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరారని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎటువంటి ఫుడ్ పాయిజన్ కారణం కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిందన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిందని అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.



## అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో గెలుపొందిన క్రీడాకారునికి సన్మానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

భువనేశ్వర్ లో జరిగిన జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ అండర్-20 పురుషుల ట్రిపుల్ జంప్ ఈవెంట్ లో చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి ప్రణయ్ కాంస్య పతకం సాదించిన సందర్భంగా బెల్లంపల్లిలో ప్రణయ్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ అభినందించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ముథోల్:28డిసెంబర్. సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మచకల్ గ్రామానికి చెందిన గోవింద్ పటేల్, సాయినాథ్ పటేల్‌ల తల్లి ఇటీవలే అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. దీంతో శనివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రేనాయకులు లతీఫ్,మాజీ ఎంపీపీ చంద్రకాంత్,మాజీ ఎంపీటీసీ ఆత్మ స్వరూప్.ముథోల్ మండలం అధ్యక్షులు రావుల గంగారెడ్డి,ముత్యం, గణేష్, ప్రసాద్ .శ్రీనివాస్,షకీల్, ఖలీద్ పటేల్ ,చక్రధర్ పటేల్,వహీద్,దిగంబర్,అమీర్ ఖాన్ అమృత్ పటేల్ తోతదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

**- సమ్మె విరాళంగా రూ. 50 వేలు అందజేసిన ఎమ్మెల్యే**

**బోథ్, డిసెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

గత 19 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగ క్రమబద్ధీకరణ అమలుకై ఆదిలాబాద్ జిల్లా కలక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న విషయం తెలుసుకొని ఉద్యోగుల సంఘానికి సంగిభావం తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ఈ సందర్భంగా సమ్మె సభ్యుల కోరిక మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను చారవాణిలో సంప్రదించి సమ్మె సభ్యులకు మద్దతుతో పాటువారి న్యాయమైన డిమాండ్లకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖలో పని చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు వారి న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటాలు న్యాయమైనవని మీ అందరికి న్యాయం జరిగే వరకు మీ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారం కోసం రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చారని ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. హామీలు నెరవేరేంత వరకు తమ కోసం పోరాడుతామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వారికి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.

## పంగిడి మాదరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**తిర్యాని,డిసెంబర్28,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని పంగిడి మాదరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎకో టూరిజం ఛైర్మెన్ తుమరం



గోపాల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంగిడి మాదర చుట్టూ ప్రక్కల అన్ని ఏజెన్సీ గిరిజన గ్రామాలు ఉన్నాయని దాదాపు 5 వేల జనాభా ఉంటుందని అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల,ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో జ్వరం వచ్చిన ఇంకా ఏలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా 15 కిలోమీటర్ల దూరంలోని వైద్యశాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇక గర్భిణిలు పడే అవస్థలు వర్ణనాతీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో తిర్యాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పంగిడి మాదరకు షిఫ్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన నేటివరకు అది అమలుకు నోచుకోలేదని ఆయన వాపోయారు.ఇప్పటికైనా సంబధిత ఉనాతాధికారులు స్పందించి పంగిడి మాదరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అయ్యప్ప ఆలయంలో లక్ష మంత్రార్చన

**బెల్లంపల్లి, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రోజున ఆలయ మండపంలో అయ్యప్ప స్వామి సహస్ర నామాలలోని ఒక మంత్రమైన ఓం వేట శాస్రే నమః అనే పదంతో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములతో లక్ష సార్లు ఈ మంత్రాన్ని 1.30 గంటల పాటు ఏక ధాటిగా విరామం లేకుండా నామ స్మరణ శ్లోకాలు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో పండితులు కుటుంబరావు, అనిల్, కోటేశ్వర రావు, అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు సత్యం, రఘు, అనుదీప్, సాయి, రాజు, రాజేష్,స్థానిక భక్తులు పాల్గొన్నారు. అనంతం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఆటో యూనియన్ తరపున ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

తమ తోటి డ్రైవర్ ఈదునూరి రాజబాబు కుటుంబ సభ్యులకు ఆటో యూనియన్ తరపున గౌరవ అధ్యక్షులు గాండ్ల సంపన్న



ఆధ్వర్యంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఎనగంటి సంపత్, వైస్ ప్రెసిడెంట్ పాక అంజయ్య ఆధ్వర్యంలో శనవారం రాజబాబు కుటుంబానికి 10,000/- రూపాయలు. ఇవ్వడం జరిగింది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జనరల్ సెక్రెటరీ జీడిరవి, ముదిగంటి రాజిరెడ్డి. క్యాషియర్ కున్సోత్ సీతారాం, చెన్నాల సారయ్య కమిటీ సభ్యులు మైకల్ రాజు పోతార వేణి శంకర్ వంశి నరసన్న భాస్కర్. డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

## సామాజిక సేవకుడు కంభగోని సుదర్శన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన కంభకోని సుదర్శన్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. స్ఫూర్తి సర్వీస్ సొసైటి ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, ఆకుల మహేందర్ చారిటబుల్ ట్రస్ట్, సూర్తి సకల కళావేదిక ఆధ్వర్యంలో శనివారం , సికింద్రాబాద్, ముషీరాబాద్ లోని, సిటీ కల్చరల్ ఆడిటోరియంలో, అవార్డు ల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. గూడూరి ఫౌండేషన్ ఫౌండర్, డాక్టర్, గూడూరు చిన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను అందుకోవడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవల గాను గౌరవ డాక్టరేట్ ను అందుకోవడం జరిగిందని సుదర్శన్ తెలిపారు. సుదర్శన్ కు డాక్టరేట్ రావడం పట్ల. డాక్టర్, ఊరుకొండ స్వామి, సామల శ్రీనివాస్, ఆశన వేణి సత్యనారాయణ, పిల్లి సతీష్ ఎల్ బి నదీ హర్ష వ్యక్తం చేశారు. అనంతరం సుదర్శన్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

